
ఇండియన్ సెంటిమెంట్స్‌ని, ఎమోషన్స్‌ని కనిపెట్టగలరా?
గ్రహాంతరవాసులకు సైంటిస్ట్ సిద్ధార్థ ఛాలెంజ్
విజయార్కె
Q
క్యూ
ఆమె కనబడుట లేదు

# క్యా...
# ఆమె కనబడుట లేదు

## విజయార్కె

అర్థరాత్రి... నిర్మానుష్యమైన ఆ ప్రాంతంలో మెరుపును మించిన వేగంతో ఒక వింత వాహనం ల్యాండ్ అయింది.... అందులో నుంచి ప్రహేళిక దిగింది. ఎదురుగా భారీ వాహనాలను తీసుకువెళ్ళే ఒక ట్రక్ వేగంగా దూసుకువచ్చి అదుపు తప్పి ఆమెను ఢీ కొట్టింది. ఆమె శరీరం గాల్లోనే ముక్కలు ముక్కలైంది... ఆ దృశ్యాన్ని చూసిన సర్దార్జీ ఆ షాక్‌లో నుంచి తేరుకోకముందే... ప్రహేళిక రోడ్డుమీద నుంచి నడుచుకుంటూ వెళ్ళింది.

ఆమె టార్గెట్ ఇండియన్ సైంటిస్ట్.. మన తెలుగువాడైన సిద్దార్థ...

ఈ పుస్తకాన్ని కినిగే (www.kinige.com) ద్వారా పొందవచ్చు. ఇ-బుక్, ప్రింటెడ్ బుక్ ఛాయిస్ మీదే...

www.manrobo.net
manrobo publications

# Q... AAME KANABADUTALEDU

a novel by
VIJAYARKE
vijayarke06@gmail.com

2nd edition
july 2015

Publishers:
MANROBO PUBLICATIONS
manrobocreations@gmail.com

Price: 100/

Coverpage Concept:
Manrobo Creations

Photo:
Sasank (Cine Style Videos)

Cover Design:
M. Hari Prasad

DTP:
Mummadi Hari Prasad

for copies:
www.kinige.com
manrobocreations@gmail.com

## క్వా...

# ప్రారంభానికి ముందు....

సృష్టి

అద్భుతం... అబ్బురం... అనంతం... ఊహాతీతం... ఓ ప్రశ్నార్థకం? మన విశ్వం పుట్టి పన్నెండు వందల నుంచి పదిహేను వందల కోట్ల సంవత్సరాలైందని ఓ అంచనా. మరి మన మనుష్యుల చరిత్ర...? నలభై వేల సంవత్సరాలకు మించదు.

ఈ సృష్టిలో గ్రహాలు.. ఉపగ్రహాలు.. నక్షత్రాలు... కంటికి కనిపించని అద్భుతాలు, సైన్స్‌కు అందని ఊహాతీత విషయాలు, నమ్మకాలు.. లాజిక్‌కు చిక్కని అబ్సర్డ్ అనిపించే సంఘటనలూ... ఎన్నో ఉన్నాయి.

మన భూమిలాంటి గ్రహం ఎక్కడైనా వుందా? ఆ గ్రహంలో భూమి మీద వున్న వాతావరణం ఉందా? అక్కడ జీవం ఏర్పడే అవకాశం ఎందుకు ఉండకూడదు?

1924లో ఎడ్విన్‌హబుల్ అనే శాస్త్రవేత్త మన పాలపుంతకి అవతల ఇంకా గెలాక్సీలు ఉన్నాయని చెబితే అందరూ ఆశ్చర్యపోయారు. ఆ తర్వాత యాభై ఏళ్లకి హబుల్ టెలిస్కోప్ వల్ల కనీసం వంద బిలియన్ (పది వేల కోట్లు) పాలపుంతలు ఉండవచ్చుననే

అవగాహన కలిగిందంటున్నారు షోస్తక్.

మన సూర్యకుటుంబానికి ఆవల బుధ గ్రహం లాంటి ఒక గ్రహాన్ని 1995లో కనిపెట్టారు. ఇప్పటి వరకూ దాదాపు వంద గ్రహాలు ఉన్నట్లు కనుగొన్నారు.

పదివేల కోట్ల నక్షత్రాలు ఉన్నాయనే అంచనాకు వచ్చినప్పుడు ఇన్ని నక్షత్రాల్లో దేని చుట్టూనో తిరిగే గ్రహంలో మనలాంటి వాళ్లు ఎందుకు ఉండకూడదు?

బుద్ధి జీవులు ఉన్నారని, గ్రహాంతరవాసులను చూస్తామని, ఫ్లయింగ్ సాసర్స్ కనిపించాయని ఎందరో ఆధారాలు చూపించి చెప్పారు. 2025 కల్లా గ్రహాంతరవాసి గురించి ఏదో ఓ స్పష్టమైన సమాచారం వస్తుందని ఒక అంచనా.

1959లో ఇద్దరు ఖగోళ శాస్త్రజ్ఞులు అంతరిక్షం నుంచి రేడియో టెలీస్కోప్‌లకు ఏదో సంకేతాలు అందుతున్నాయని ప్రకటించారు.

కాలిఫోర్నియాలో సేతి (SETI) Search for Extraterristrial Inetlligence Institute, అనే సంస్థ వేరే ప్రాంతాల్లో ఉండే తెలివైన జీవుల కోసం అన్వేషించే ఈ సంస్థకు చెందిన శాస్త్రవేత్త సెల్ షోస్తక్.

గ్రహాంతరవాసుల కోసం అన్వేషణ కొ..న..సా..గు.. తోం..ది.

గ్రహాంతరవాసులు ఉన్నారని, వాళ్ళు మనకన్నా అడ్వాన్స్‌గా ఉన్నారని, వాళ్ళు మనలానే, మనకోసం అన్వేషిస్తున్నారని తెలిస్తే..?

**ప్రారంభం :**

'క్యూ' ప్లానెట్

మన ఆలోచనలు కొనసాగిన చోట, మన ఊహలు నిజమైన గ్రహం అది. ఈ విశ్వంలో బుద్ధిజీవులు ఉన్నారన్న వాదనకు ఆధారంగా నిలిచిన గ్రహం. వేల సంవత్సరాల క్రితమే సాంకేతిక నైపుణ్యాన్ని స్వంతం చేసుకున్న గ్రహం.

ఆ గ్రహం దూరం నుంచి చూస్తే గాజు గ్లోబులా ఉంది. ఆ గ్రహంలోని ఆకారాలు విచిత్రంగా ఉన్నాయి. మన ఊహలకు భిన్నమైన వాతావరణం. కప్ప మొహమో, మరుగుజ్జు ఆకారంలో కాదు. పొట్టిగా, లావుగా లేరు. తల పెద్దదిగా ఉంది, మిగతా ఆకారం చిన్నదిగా కూడా లేదు.

దాదాపు అయిదు నుంచి ఆరున్నర అడుగుల పొడవు ఉన్నారు. బాడీ మొత్తం మెటల్‌తో తయారైనట్టు ఉంది. శరీరానికి కవచాలు ఆచ్ఛాధనగా వేసుకున్నట్టు ఉన్నారు. వెండి రంగులో వాళ్ల ఆకారాలు మెరిసిపోతున్నాయి.

స్కైబస్‌లను మించిన టెక్నాలజీ కనిపిస్తోంది. ఒకే వైరు మీదుగా వేలాడుతూ వాహనాలు పరుగెడుతున్నాయి. హెలీకాప్టర్‌ను పోలిన విచిత్ర వాహనాలు ఉన్నాయి. అతి తక్కువ జనాభా. దాదాపు నిర్మానుష్యంగా ఉన్నట్టుంది ఆ గ్రహం.

సూర్యుడి నుంచి అతి శక్తిమంతమైన కిరణాలను, తమ సాంకేతిక నైపుణ్యం ద్వారా స్వీకరించి, ఆ కిరణాలను విద్యుత్‌గా, ఎనర్జీరేస్‌గా ఉపయోగించుకుంటున్నారు. రాత్రి– పగలూ బేధం లేదు. అక్కడ ఎప్పుడూ పట్టపగలులా కాంతివంతంగా ఉంటుంది.

గ్రహం మొత్తం కంట్రోలింగ్ సిస్టమ్‌తో పని చేస్తుంది. ఏయిర్ కండీషనర్ ఉంటుంది. ఎప్పుడు వర్షం కురవాలన్నా, చల్లగాలి వీయాలన్నా మొత్తం సాంకేతిక నైపుణ్యంతో రూపుదిద్దుకుంటుంది.

అక్కడ పోలీసింగ్ వ్యవస్థ లేదు. దొంగలు, నేరస్థులు ఉండరు. పేదలు, ధనవంతులు అన్న బేధం లేదు. దేముడు, దెయ్యం వాళ్లు నమ్మరు. వాళ్లకు తెలిసింది సై..న్స్ ఒక్కటే. వాళ్లు నిరంతరం కొత్తదాని కోసం అన్వేషిస్తూ ఉంటారు. వ్యక్తిగత స్వార్థాలు ఉండవు. వాళ్లు సృష్టి అంతా సైన్స్‌తోనే జరుగుతుంది. ఇక్కడ నిరంతరం ప..రి..శో..ధ..న.. జ..రు..గు..తూ..నే.. ఉంటుంది.

ఇన్ని ఉన్నా వాళ్లలో అభద్రతా భావం ఎక్కువే. తమలాగే ఎక్కడో బుద్ధిజీవులు ఉన్నారని వాళ్ల నమ్మకం. ఏ గ్రహంవాళ్లో తమ

గ్రహం మీద దాడి చేస్తారని భయం. ఈ విశ్వంలో అందరికన్నా తామే శక్తిమంతులం కావాలన్నది వాళ్ల ఆరాటం. ఎప్పుడు ఏదో కొత్త విషయం తెలుసుకోవాలన్నా తపన.

అందుకే తమ గ్రహం నుంచి ఫ్లయింగ్ సాసర్స్‌ని పంపించారు. ప్రత్యేకమైన అతి శక్తిమంతమైన రేడియో సందేశాలు విశ్వంలోకి వదిలారు. ఏ గ్రహంలో జీవులున్నా, అన్నింట్లోనూ తామే అధికులం కావాలన్న కాంక్ష ఆ గ్రహవాసుల్లో ఉంది.

ఆ గ్రహానికి చీఫ్ సుప్రీం.

* * *

కొన్ని వందల ఎకరాల్లో విస్తరించి ఉన్న ల్యాబ్. క్యూ గ్రహంలో పరిశోధనలకు వేదిక. కొన్ని వందల రోబోలు ఆ ల్యాబ్‌ను పహారా కాస్తున్నాయి. అక్కడక్కడ కంప్యూటర్ లాంటి పరికరాలున్నాయి. సైంటిస్టులు అటు, యిటూ హడావిడిగా తిరుగుతున్నారు. వాళ్లంతా రోబోల మాదిరిగానే ఉన్నారు.

వాళ్లు ఉచ్చరించే శబ్దాలు గాలిలో కలిసి, ఎదుటివాళ్ల చెవుల్లోకి ప్రయాణిస్తున్నాయి. వాళ్ల నుదుళ్లమీద కంప్యూటర్ స్క్రీన్ లాంటిది ఉంది. మనం బ్రహ్మరాత.. తలరాత అంటుంటాం. ఆ నుదురు మీద ఏవేవో అక్షరాలు కనిపిస్తున్నాయి. అది మెదడును చేరి, ఆదేశాలుగా మారుతాయి.

ఓ సైంటిస్ట్ వెడల్పాటి టేబుల్ మీద ఉన్న జీవిని పరీక్షిస్తున్నాడు. ఆరడుగుల ఆ జీవి పడుకుండిపోయింది. ఆ సైంటిస్ట్ చేతిలో రకరకాల పరికరాలు ఉన్నాయి. ఓ పరికరాన్ని టేబుల్ మీద ఉన్న జీవి తలమీద పెట్టాడు. క్షణాల్లో ఆ జీవి తల పైభాగం, అతని చేతిలోకి వచ్చింది. తల లోపల రకరకాల వైర్లు ఉన్నాయి. వాటిని సరిజేస్తూ, తల మధ్యలో ఉన్న సెల్ లాంటి సాధనాన్ని బయటకు తీసాడు.

ఆ సెల్‌లాంటి సాధనాన్ని చేతిలోకి తీసుకొని, పదడుగుల ముందుకు వేశాడు. అక్కడో ఎలక్ట్రానిక్ బాక్స్ ఉంది. అందులో ఆ

సెల్‌ని వుంచి, ఎరుపురంగు బటన్ నొక్కాడు. మరుక్షణం ఆ సెల్‌లో విద్యుత్ ప్రవహించింది. క్రమక్రమంగా ఎలక్ట్రానిక్ బోర్డు స్క్రీన్ మీద గీతలు కనబడసాగాయి. కొద్ది నిమిషాల తర్వాత, ఆ సెల్‌ని తీసుకువచ్చి, టేబుల్ మీద పడుకొని ఉన్న వ్యక్తి తలలో పెట్టి, తల పైభాగాన్ని సెట్ చేశాడు. రీఛార్జ్ అయిన సెల్ అది. మరుక్షణం ఆ జీవి లేచి నిలుచుంది. మెదడులో ఆలోచించే 'సెల్' వీక్ అయినప్పుడు అలాంటి ఆపరేషన్స్ చేస్తారు.

* * *

విశాలమైన కాన్ఫరెన్స్ హాలు.

క్యూ ప్లానెట్‌కు చెందిన సైంటిస్టులు సుశిక్షుతులైన సైనికుల్లా వరుస క్రమంలో నిలబడి ఉన్నారు. కాన్ఫరెన్స్ హాలుకు ఉన్న ఎలక్ట్రానిక్ డోర్స్ రెండువైపులా చీలిపోయాయి. కారులాంటి వాహనం లోపలికి వేగంగా దూసుకువచ్చింది.

ఆ వాహనం సరాసరి డయాస్ మీదికి వచ్చింది. వెంటనే కారు పైభాగం రెండు భాగాలుగా విడిపోయి... క్షణాల్లో ఆకారం మారిపోయింది. కారులో ఉన్న సీటు సింహాసనంలా ఉంది. మెల్లిమెల్లిగా ఆ సీటు పైకి లేచింది.

ఆ సీటులో ఉన్న సుప్రీం సీటులో నుంచి లేచాడు. సైంటిస్టులు విచిత్రమైన శబ్దాలను ఉచ్ఛరించారు. వాళ్ల భాషలో సుప్రీంకు జయ జయధ్వానాలు పలుకుతున్నారు.

సుప్రీం తన కుడిచేతిని పైకి లేపాడు. వెండి రంగులో మెరుస్తుంది ఆ చేయి. మరుక్షణం అక్కడంతా నిశ్శబ్దం అలుముకుంది.

సుప్రీం గొంతు సవరించుకున్నాడు.

విమోయిచో నచిమోకాతో...

'నా ప్రియమైన నా గ్రహవాసులారా...'

సుప్రీం మాట్లాడుతున్నాడు...

"కొన్ని వేల సంవత్సరాలుగా మన ఉనికి ఉంది. ఈ

విశ్వంలో బుద్ధిజీవులు ఉన్నారని మనం నమ్ముతూ వస్తున్నాం. ఎన్నో పరిశోధనలు చేసాం... రేడియో సందేశాలు పంపించాం. ఫ్లయింగ్ సాసర్స్‌ని పంపించాం.. అంటూ ఒక్క క్షణం ఆగాడు సుప్రీం.

అతనికి కుడివేపు పెద్ద స్క్రీన్ ఉంది. సుప్రీం కొనసాగించేడు.

'తిబియోనచోగాసో మురశా'

ఈ విశ్వంలో మనలాంటి గ్రహాలు ఎన్ని ఉన్నాయో చూడండి... అంటూ తన కుడిచేతి చూపుడువేలిని ఆ స్క్రీన్ వైపు పెట్టాడు. ఆ చూపుడు వేలు మరుక్షణం రిమోట్‌లా పని చేసింది. స్క్రీన్ మీద, ముందు చిన్న చిన్న గీతలు... ఆ తర్వాత చుక్కలు... ఆపైన స్పష్టంగా పిక్చర్.

ఆ ప్రాంతమంతా చీకటి అలుముకుంది. స్క్రీన్ మీద బొమ్మలు ప్రత్యక్షమయ్యాయి. గ్రహాలు.. పాలపుంతలు.. నక్షత్రాలు.. విశ్వం అంతా స్క్రీన్‌ని పరుచుకుంది. మెల్లి మెల్లిగా డిసాల్వ్ అవుతూ ఫేడవుట్ అవుతోంది. ఆ వెంటనే స్క్రీన్ మీద క్యూ ప్లానెట్ కనిపించింది.

ఇది మన క్యూ ప్లానెట్... మనలానే మరో గ్రహంలో జీవులున్నారు. మన బామెటిక్ (సైంటిస్టుల బృందం) పంపిన వాయెన్స్ (ఫ్లయింగ్ సాసర్స్) జీవుల ఉనికిని కనిపెట్టింది.

ఒక్కసారిగా అక్కడున్న సైంటిస్టులు ఊపిరి పీల్చడం మరిచి పోయారు.

క్యూ ప్లానెట్ సుప్రీం కొనసాగించేడు. " ఆ గ్రహంలో కొన్ని చోట్లకు మన వాయెన్స్ (ఫ్లయింగ్ సాసర్స్) ఎన్నో విశేషాలు సేకరించాయి. బ్యాడ్‌లక్... కొన్ని ఫ్లయింగ్ సాసర్స్ వాతావరణం అనుకూలించక నేలకూలిపోయాయి. మనవాళ్లలో కొందరు అక్కడి వాతావరణం పడక 'డిమాలిష్' అయిపోయేరు. ఇదే ఆ గ్రహం.

స్క్రీన్ మీద భూ గ్రహం కనిపిస్తోంది. సుప్రీం చెప్పుకుపోతున్నాడు. ఇది మన క్యూ ప్లానెట్ కన్నా పెద్ద గ్రహం. ఈ గ్రహంలో ఉన్న జీవులు దాదాపు మనల్ని పోలినట్టే ఉంటారు. వీళ్ల వేషధారణ విచిత్రంగా ఉంటుంది. మరో విశేషం ఏమిటంటే, ఈ

గ్రహంలో దేశాలు, జాతులు, మతాలు అంటూ ఉన్నాయి. వాళ్లంతా మన గురించి పరిశోధనలు మొదలుపెట్టారు.

వాళ్లు మనకన్నా టెక్నాలజీలో అడ్వాన్‌గా లేపోయినా, భవిష్యత్తులో వాళ్లు మనల్ని మించిపోయే అవకాశం ఉంది.” క్షణకాలం చీఫ్ మొహంలో భయం తాలుకూ ఎక్స్‌ప్రెషన్ కనిపించింది.

కెచ్‌తోబ్ యస్‌కెతయా...

మనం ఎన్నో విషయాల మీద పరిశోధన చేశాం... భూమిమీద వున్న జీవుల గురించి కూడా మన పరిశోధనా బృందం కొన్ని పరిశోధనలు సీక్రెట్‌గా చేసింది. వాళ్లు మన టెక్నాలిజీని అందుకోవాలంటే మరో పదివేల సంవత్సరాలు పడుతుంది. ఈ లోగా మనం ఇరవై వేల సంవత్సరాలు అడ్వాన్స్‌గా ఉంటాము.

మనం మన మెదడును కూడా చిప్స్ ద్వారా నియంత్రిస్తున్నాం... చిప్స్ ద్వారానే మన మెదడు ఆలోచిస్తుంది. భూమి మీద ఉన్న మానవుల మెదడుకన్నా, మన మెదడు నాలుగు వేల రెట్లు వేగంగా ఆలోచిస్తున్నది అంటే దానికి కారణం మన టెక్నాలజీ ద్వారా, చిప్స్ ద్వారా శక్తిని పెంచడమే...

కానీ..

అంటూ ఆగాడు సుప్రీం..

సైంటిస్టులంతా సుప్రీం చెప్పబోయే విషయం గురించి టెన్షన్‌గా ఎదురుచూస్తున్నారు.

మనం ఎన్నో విషయాల మీద పరిశోధనలు చేసాం... ఎన్నో కొత్త విషయాలు కనిపెట్టాం.. గాలికన్నా కొన్ని వందల రెట్లు వేగంగా వెళ్లే ఫ్లయింగ్ సాసర్లు రూపొందించాం... ఇద్దరి కలయిక లేకుండా, స్త్రీ, పురుషులు కలవకుండానే, కొత్త జీవులను సైన్స్ ద్వారా సృష్టిస్తున్నాం. భూమి మీద ఉండే మనుష్యుల్లా మన గ్రహవాసులకు అనారోగ్యం సోకదు... ఎప్పుడు మన శరీరంలోని ఏ భాగం పని చేయకపోయినా, ఆ భాగాన్ని తొలగించి, కొత్త భాగాన్ని సృష్టిస్తున్నాం. మనకు చావులేదు. మనలో ఎవరి పని ముగిసినా, మనకు మనమే ‘డిమాలిష్’

అయిపోతాం.

మనకు ఆకలి వేయకుండా ఫుడ్ ఎనర్జీ చిప్స్ ఉన్నాయి. శారీరకమైన 'ఫిజికల్, సెక్స్యువల్ నీడ్స్'కు మరో పార్టనర్ అవసరం లేకుండా, మనకు సెక్స్యువల్ కోరికలు తీరే ఫీలింగ్‌ని, భావప్రాప్తిని క్షణాల్లో పొందే వైబ్రేటింగ్ టెక్నాలజీ ఉంది. ఎప్పుడు కావాలంటే, అప్పుడు ఫాంటసీలోకి వెళ్లి, మనం భావప్రాప్తిని సంపూర్ణంగా పొందగలం.

ఇంకా మనం సాధించవలసింది ఏమీ లేదని అనుకున్నాం. భూమి మీద ఉన్న అత్యంత ఆధునాతనమైన టెక్నాలజీని మనం ముప్పయి వేల సంవత్సరాల క్రితమే సంపాదించాం..."

సైంటిస్టులంతా నిశ్శబ్దంగా తమ సుప్రీం చెప్పేది వింటున్నారు. అవసరమైతే తప్ప సుప్రీం ఇలాంటి ఎమర్జన్సీ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయడు. ఎప్పుడూ కంప్యూటర్ మీద కనిపించి, తరుచూ తమతో మాట్లాడే సుప్రీం.. ప్రత్యేకంగా కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసాడంటే, చాలా ముఖ్యమైన విషయం చెప్పబోతున్నాడని వాళ్లకు అర్ధమైంది.

ఆ విషయం కోసమే వాళ్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

సుప్రీం మళ్లీ కొనసాగించేడు.

"మరో కొద్ది క్షణాల్లో మన సైంటిస్ట్ ఎమోరో ఫ్లయింగ్ సాసర్‌లో భూమి మీద నుంచి యిక్కడికి వస్తున్నాడు. అతను నలభై సంవత్సరాలుగా భూమి మీద పరిశోధన చేస్తూ వున్నాడు. అతను మనకు చెప్పే సమాచారం ఎంతో కీలకమైంది... అంటూ ఒక్క క్షణం తన కళ్లు పైకెత్తాడు. అతని నుదురుమీద ఉన్న స్క్రీన్‌లో టైం కనిపిస్తోంది. ఓసారి సుప్రీం ఆ కాన్ఫరెన్స్ హాలు పై కప్పుకేసి చూసాడు.

సరిగ్గా అప్పుడే...

ఆ కాన్ఫరెన్స్ హాలు పై కప్పు రెండుగా చీలింది. ఓ ఫ్లయింగ్ సాసర్ మెరుపులు సృష్టిస్తూ లోపలికి దూసుకువచ్చి దూరంగా ఉన్న మరో డయాస్ మీద ఆగింది. ఫ్లయింగ్ సాసర్ డయాస్ మీద ల్యాండయిన వెంటనే పెద్ద శబ్దంతో ఫ్లయింగ్ సాసర్ పైభాగం కొన్ని

అడుగుల పైకి లేచి గాలిలో తేలిపోతుంది. అందులో నుంచి క్యూ ప్లానెట్ సైంటిస్ట్ ఎమోరో దిగాడు. అతని మొహానికి విచిత్రమైన మాస్క్ ఉంది.

అతను సరాసరి సుప్రీం దగ్గరికి వచ్చి, అభివాదం చేసాడు. సుప్రీం అతన్ని మిగతా సైంటిస్టులకు పరిచయం చేస్తూ..."ఇతనే ఎమోరో... మన సీక్రెట్ సైంటిస్ట్స్ బ్యూరోలో పనిచేస్తున్నాడు. ఈ ఆపరేషన్ ఈ గ్రహం సుప్రీం అయిన నాకు, ఇతనికి తప్ప మరెవరికీ తెలియదు. ఇప్పుడు మిస్టర్ ఎమోరో భూమి మీది విశేషాలు.. నేను ఎందుకు అత్యవసరంగా ఈ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయవలసిందో, కూడా చెబుతాడు." అంటూ ఎమోరో వైపు చూసాడు సుప్రీం.

సైంటిస్ట్ ఎమోరో మరోసారి సుప్రీంకు అభివాదం చేసి, సైంటిస్ట్‌ల వైపు చూసి...

"మైడియర్ సైంటిస్ట్స్... మన సుప్రీం ఆజ్ఞ మేరకు నలభై సంవత్సరాల క్రితం, నేను మన గ్రహం నుంచి వెళ్లిపోయాను... మనలాంటి జీవుల కోసం అన్వేషణ కొనసాగించాను. ఏ గ్రహంలోనూ జీవులు కనిపించ లేదు... చివరిగా భూగ్రహం కనిపించింది. మన క్యూ ప్లానెట్ నుంచి ఫ్లయింగ్ సాసర్‌లో ఆ గ్రహం చేరుకున్నాను. అక్కడ వాతావరణం పరిశీలించి, తట్టుకోలేక వెంటనే మన గ్రహం వచ్చాను. సుప్రీం ప్రత్యేక సైంటిస్ట్‌ల బృందం ద్వారా, శిక్షణ యిప్పించారు. భూ వాతావరణానికి అనుకూలంగా మారేందుకు ఎంతో కష్టపడవలసి వచ్చింది.

భూమి మీదికి చేరుకున్నాక, నా పరిశోధన కోసం రహస్య ప్రాంతాన్ని చేరుకున్నాను. నాతోపాటు మరికొన్ని ఫ్లయింగ్ సాసర్స్ వచ్చాయి. అందులోని వాళ్లలో కొందరు భూమి మీదే డిమాలిష్ అయిపోయారు.

భూ గ్రహంలో ఎన్నో విశేషాలు గమనించాను. వాళ్లు మనలా శక్తిమంతమైన చిప్ మెదడు ద్వారా ఆలోచించరు. వాళ్లదంతా పల్సమన్ పవర్... నిరంతరం వాళ్లు మనలానే పరిశోధనలు చేస్తున్నారు.

వాళ్లలో హ్యూమన్ రిలేషన్ ఎక్కువ. అయితే, స్వార్ధం, ద్వేషం, పగలు కనిపిస్తాయి. తరుచూ రక్తపాతాలు జరుగుతుంటాయి. వాళ్లలో వాళ్లే ఆధిపత్యం కోసం, డబ్బు కోసం గొడవలు పడి, నరుక్కుంటూ ఉ ంటారు. ఆ గ్రహం మీద ఎన్నో దేశాలు ఉన్నాయి.

ఒకే ఒక దేశంలో ఓ వింతను చూసాను. ఎమోరో చెప్పడం ఆపి, ఊపిరి పీల్చుకొని, వదిలి, చెప్పడం మొదలుపెట్టాడు.

అది భా..ర..త..దే..శం.

అక్కడ సెంటిమెంట్స్ ఏ సైన్స్‌కూ అందవు. అక్కడి కన్నీళ్లు ఏ ల్యాబ్‌లో పరిశోధించినా, వాటిని మనం తిరిగి కనిపెట్టలేము. అక్కడి అనుబంధాలు.. ఎఫెక్షన్స్ చాలా హృద్యంగా ఉంటాయి. రకరకాల వరుసలు... రిలేషన్స్ ఉంటాయి. మనలా నెంబర్లు, కోడ్స్ ఉండవు. చిన్న చిన్న విషయాలకే వాళ్లు కదిలిపోతారు. మనం యిక్కడ డిమాలిష్ బాక్స్‌లో నిలబడి మెల్లిమెల్లిగా మెల్ట్ అవుతూ మన లైఫ్‌కు గుడ్‌బై చెప్పేస్తాం. వాళ్లు అలా కాదు. ఓ మనిషి చనిపోగానే ఏడుస్తారు. ఏడవగానే చిత్రంగా వాళ్ల కళ్లలో నుంచి కన్నీళ్లు వస్తాయి. భార్యాభర్తల మధ్య సెంటిమెంట్స్ బలంగా ఉంటాయి. భర్తకు ఏమైనా అయితే భార్య, అలానే భార్యకేదైనా జరిగితే భర్తా తల్లడిల్లిపోతారు.

నలభై సంవత్సరాలుగా నేను దీన్ని అనునిత్యం గమనిస్తూ వచ్చాను. దీని బేస్‌ని (మూలాన్ని) కనిపెట్టలేకపోతున్నాను" చెప్పడం ఆపి సుప్రీం వంక చూసేడు ఎమోరో.

వెంటనే సుప్రీం మాట్లాడ్డం మొదలెట్టాడు.

"ఎమోరో పరిశోధన, అక్కడి విషయాలు వెంట, వెంటనే మన స్టడీ అండ్ ఎనాలిసిస్ వింగ్‌కు చెబుతూ వచ్చాను. వాళ్లు ఇండియన్స్ హిస్టరీని మన నెట్‌వర్క్ ద్వారా ఎనలైజ్ చేసారు. ఈ ఎఫెక్షన్స్, కన్నీళ్లు, రిలేషన్స్ కొన్ని వందల సంవత్సరాలుగా ఇండియన్స్ బ్లడ్‌లో ఉందిట. అది.. మ..నం.. ఎం..దు..కు.. సా..ధిం..చ..లే..ము.

ఒక్క క్షణం నిశ్శబ్దం.

సుప్రీం కొనసాగించేడు.

"మనం ఇప్పుడు కొత్తగా పరిశోధించవలసింది అదే..."

సైంటిస్టులు మొహమొహాలు చూసుకున్నారు.

"మనం ఇండియన్స్ సెంటిమెంట్స్ మీద పరిశోధన చేయాలి. వాళ్ల కన్నీళ్ల మీద పరిశోధన చేయాలి. వాళ్ల రిలేషన్స్ మీద పరిశోధన చేయాలి. అందుకే నేను ఓ నిర్ణయానికి వచ్చాను.

భూమి మీద ఉన్న ఓ జీవిని కిడ్నాప్ చేసి తీసుకురావాలని..

ఒక్క క్షణం అంతా నిశ్శబ్దంగా ఉండిపోయారు. ఒక విధమైన షాక్‌కు గురయ్యారు. భూమి మీద ఉండే జీవిని తమ గ్రహానికి తీసుకురావడమా.. అది సాధ్యమా?

సుప్రీం అందరి వైపూ పరికించి చూసాడు. ఓ సైంటిస్ట్ ముందుకు వచ్చి, తలను కిందికి వాల్చి అభివాదం చేసి- "మన్నించండి సుప్రీం... మనం భూమిమీద ఉన్న జీవిని కిడ్నాప్ చేయడం సాధ్యమా? ఒకవేళ మనం ఆ జీవిని కిడ్నాప్ చేసినా, అతను మన వాతావరణాన్ని తట్టుకోలేడు. వెంటనే చచ్చిపోతాడు. భూమి మీద ఉన్న జీవి చనిపోగానే మన గ్రహంలో ఉన్న వాతావరణంలో మార్పు వస్తుంది. మనలా వాళ్లు మెటల్ పార్ట్స్ ఉన్నవాళ్లు కాదు. అలాంటప్పుడు మనం కిడ్నాప్ చేసి ఏం ఉపయోగం? అయాం సారీ టు సే సుప్రీం. ప్లీజ్ ఫర్‌గివ్ మి" అంటూ తన స్థానంలోకి వెళ్లాడు.

మరో సైంటిస్ట్ ముందుకు వచ్చి, తల వంచి సుప్రీంకు అభివాదం చేసి- "హానరబుల్ సుప్రీం... మనం భూమి మీది ఉన్న జీవిని తీసుకువచ్చి పరిశోధన చేసినా, ఉపయోగం పెద్దగా ఉండదు. ఆ జీవిని చిన్నప్పట్నుంచీ అబ్జర్వేషన్‌లో ఉంచి, ఇన్‌క్యుబేటర్ స్థాయి నుంచి పరిశోధన చేస్తే ఫలితం ఉంటుంది. ఆ జీవి గ్రోత్... ఆలోచన విధానం.. సెంటిమెంట్ డెవలప్‌మెం ట్, టియర్స్ క్రియేషన్... అన్నీ తెలుస్తాయి."

"వెల్‌డన్ మిస్టర్ సైంటిస్ట్స్.. మీ మైండ్ సెట్ చిప్స్ సరిగ్గా పని చేస్తున్నాయో, లేదోనని టెస్ట్ చేసాను. నేను ఆల్రెడీ ఓ నిర్ణయానికి వచ్చాను" సుప్రీం చెప్పాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Q+Aame+Kanabaduta+Ledu

* * *